# పరమేశ్వరి - పట్టుచీర

రావినూతల సువర్ణాకన్నన్



తాలూకాఫీసు గుమాస్తా సుబ్బారావు రెక్కలమీద అతని తల్లీ, తండ్రీ, ఇద్దరు తమ్ముళ్ళు, ముగ్గురు చెల్లెళ్ళు ఆధారపడి ఉన్నారు. మొన్ననే పెద్ద చెల్లెలి పెళ్ళి ఉన్నదీ, ఉన్నదీకాక కాస్త లోను తీసుకుని మరీ అయిందనిపించాడు.

రెండో చెల్లెలు, మూడో చెల్లెలు, "మేంకూడా పెళ్ళికి సిద్ధమే సుమా!" అని వార్నింగ్ ఇచ్చికూడా చాలా కాలం అయింది. ఈడేరిన ముగ్గురాడపిల్లలు ఇంట్లో ఉండరాదని తల్లి పోరడంతో ఎలాగో పెద్ద చెల్లెలికి ఆ మూడు ముళ్ళూ వేయించేశాడు.

మధ్యతరగతి కుటుంబాని కుండవల్సిన క్వాలిఫికేషన్స్ అన్నీ ఉన్నాయి సుబ్బారావుకి.

అంటే.. రిటైరయిన తండ్రికి చుట్టలు, ఉబ్బసంతో బాధపడే తల్లికి మందులు, తమ్ముళ్ళకి ఫీజులు, పుస్తకాలు, చెల్లెళ్ళకి రిబ్బన్లు, పౌడర్లు, ప్లస్ అందరికీ తిండీ, గుడ్డా ఇవన్నీ అతగాడి సంపాదనమీదే జరగాలన్నమాట!

అలాంటి సమయంలో ఓ కుచేలరావుగారి ఆఖరి సంతానమైన పరమేశ్వరితో అతని వివాహం జరిగి పోయింది. అంటే అతని సంపాదనతో బ్రతకడానికి మరో ప్రాణి వచ్చిందన్నమాట!

"నిండా మునిగినవాడికి చలేమిటి" అన్నట్టు వారి రెండు గదుల అద్దె కొంపలో వీధిమీద గది మధ్యగా ఓ తడిక పెట్టించి, ఆ తడికనిండా, సినిమా హాల్లో పనిచేసే స్నేహితుడిచ్చిన వాల్‌పోస్టర్లన్నీ నీట్‌గా అతికించి, అదే ఓ ఎ. సి. రూమ్‌గా భావించి ఆనందించేశాడు సుబ్బారావు.

పరమేశ్వరి నిరుపేద ఇంట పుట్టినా బంగారు బొమ్మలా ఉంటుంది. కష్టసుఖాలు తెలిసిన పిల్ల!

తండ్రి ముట్టజెప్పిన కట్నం డబ్బులో పెళ్ళి ఖర్చులు పోను కాస్తో, కూస్తో మిగిల్చి ఆడబడుచు కట్నం కోసం దాచిన మామగార్ని మనస్ఫూర్తిగా అభినందించింది.

బంగారం ధర ఆకాశాన్నంటే సంగతి తెలిసిన పరమేశ్వరి బంగారం గురించి కల్లోనైనా తలపలేదు.

కానీ... ఎప్పటికైనా ఓ పట్టుచీర కొని కట్టుకోవాలనే ఆశమాత్రం కొండలా పెరిగిపోతూంది. పసితనం నుంచీ ఆ కోరిక పురుగులా తొల్చేస్తున్నా గంపెడు సంతానంలో ఆఖరిదైన పరమేశ్వరి కోరిక కన్నెగా తీరనేలేదు.

పెళ్ళిలో సాధారణంగా ఎంత పేదవారైన ఒక పట్టుచీర (లాంటిది) పెట్టడం సాంప్రదాయంగా వస్తుందని తెలిసిన పరమేశ్వరి తనక్కాబోయే వరుని కోసం కన్నా, అతగాడు పెట్టబోయే పట్టుచీర కోసమే రంగు రంగుల కలలు కన్నది.

కానీ మొయ్యలేనన్ని బాధ్యతల్ని మోసే సుబ్బారావు పెళ్ళికి పెట్టే మూడు చీరల్లో ఒకటి పాలిష్టర్‌ది, మిగతా రెండు ఏవో వాయిల్ చీరలు తీసుకున్నాడు.

భవిష్యత్తులో తనకి పెట్టబోయే పట్టుచీర, అది కట్టుకుంటే ఇనుమడించే తన అందం, టెక్నికలర్‌లో ఊహిస్తున్న పరమేశ్వరి తనకి పెట్టిన చీరలు చూసుకుని, ఆకాశంలో విహరిస్తున్న స్వేచ్ఛా విహంగం వేటగాని బాణం దెబ్బ తగిలి ఒక్కసారి భూమ్మీది కొరిగిపోయినట్టు అయిపోయింది.

ఆమెకన్న టెక్నికలర్ కలలన్నీ కరిగిపోయి కనీసం బ్లాక్ అండ్ వైట్ కలలైనా కాకుండా, అరిగి గీతలూ తూట్లూ పడిపోయిన పాతఫిలింలా తయారై వికటాట్టహాసం చేశాయి.

తెలివిగల పరమేశ్వరి తన అనుభవాన్ని మనసులోనే దాచుకుని, నిండుకుండలా పైకి తిరుగుతున్నా కోతి మనసు అప్పుడప్పుడు అల్లరి చేస్తూనే ఉంది.

దాదాపు మూడు సంవత్సరాలు కాలగర్భంలో కలిసిపోయాయి. ఆ కాలపరిమితిలో సుబ్బారావు మరో చెల్లెలు పెళ్ళి చేసి మరో నాలుగువేల రూపాయల అప్పుకు యజమాని అయ్యాడు.

ఈ మూడేళ్ళలో పరమేశ్వరికైతే కాన్పు రాలేదుగానీ పెద్దాడబడుచు మాత్రం ఏటా కాన్పులో మూడు పురుళ్ళూ పుట్టింట్లో పోసుకుని ఆ ఆపరేషన్ కాస్తా కూడా అయిందనిపించుకుని మరీ వెళ్ళింది.

ఆ రోజు సుబ్బారావు ఆఫీసునుంచి రాగానే తల్లి ఓ పిడుగులాంటి శుభవార్త అందజేసింది. "మన చిన్నమ్మాయికి నెల తప్పిందిట !. వేవిళ్ళతో మరీ పుల్లలా అయిపోయిందట ! వెంటనే తీసికెళ్ళి ఓ నెల్లాళ్ళుంచుకోమంటూ మీ బావగారు రాశారు." అని !

సుబ్బారావు పక్కలో బాంబ్ పేలినట్టు ఉలిక్కి పడ్డాడు. నిస్సహాయంగా భార్యకేసి చూశాడు. ఆమె ముఖం కూడా పాలిపోయినా భర్తకి కళ్ళతోనే ధైర్యం చెప్పింది.

"ఏమిట్రా అలా బెల్లంకొట్టిన రాయిలా ఉండి పోయావ్ ? ఈ విషయం వింటే నీకు ఆనందంగా లేదూ ?" చిరాగ్గా అంది తల్లి.

"అహా ! అది కాదమ్మా ! మొన్న పెద్దమ్మాయి పురిటికైన అప్పులే ఇంకా తీరలేదు ! ఇంక చిన్నమ్మాయి పెళ్ళికైన అప్పు వడ్డీతో కలిసి పాపంలా పెరిగిపోతూనే ఉంది" నసిగాడు సుబ్బారావు.

"బావుంది నాయనా ! నీకు అప్పులున్నాయని ఆడపిల్లకి కాన్పురాకుండా పోతుందా ? అవున్లే ! విన్నని ఏం లాభం ? అంతా మా ఖర్మ ! మీ నాన్నే నాలుగు రాళ్ళు సంపాయిస్తుంటే నువ్వామాట అనగలిగేవాడివా ? అందుకే అన్నారు—'అడ్డాలనాడు బిడ్డలుగానీ, గడ్డాలొచ్చాక బిడ్డలా ?' అని !" రాని కన్నీరు తుడుచుకుంటూ అంది తల్లి.

"అది కాదత్తయ్యా...!" ఏదో సర్దిచెప్ప బోయింది పరమేశ్వరి.

"అవునమ్మా ! ఈనాటికి నువ్వా నాకు చెప్పొచ్చావ్ ! ఏదో శాస్త్రం చెప్పినట్టు గుడ్డొచ్చి పిల్లని వెక్కిరించిందట ! అయినా ఇన్నాళ్ళయినా నీకు కడుపు పండలేదని, ఎదుటివారికి వస్తే ... ఇలా మాట్లాడకూడదు! ఎవరి అదృష్టం వారిది!" అంది అదోలా కోడలికేసి చూస్తూ.

అత్తగారి మాటలకి బిత్తరపోయింది పరమేశ్వరి నిస్సహాయంగా భర్తకేసి చూసింది. అతని ముఖానకూడా నెత్తురులేదు.

తమ కుటుంబం ఓ దారికొచ్చేవరకు సంతానం వద్దనుకుని జాగ్రత్తపడ్డ ఆ దంపతులకి పెద్దావిడ మాటలు శూలాల్లా గుచ్చుకున్నాయి

"లాభంలేదు ! తనకు మాలిన ధర్మం అనవసరం ! ఇంక వీళ్ళ పురుళ్ళు నేను పొయ్యలేను ! నోరుమూసుకుని ఇలాగే ఉంటే ... ఇప్పట్లో మన బాధ్యతలు తీరవు సరిగదా ... ఇంకా ఎక్కువౌతాయి! అందుకే ... మనం కూడా ఒకరిద్దరు పిల్లలు పుట్టగానే ఫుల్‌స్టాప్ పెట్టేద్దాం !" అన్నాడు సుబ్బారావు విసుగ్గా భార్యతో.

అయినా అతనికి ఏదీ తప్పలేదు ! కాలం ఎవరి కోసం ఆగదు ! అలా వడివడిగా పరుగులు తీస్తూనే ఉంది కానీ పరమేశ్వరి కోరిక మాత్రం కోరికగానే మిగిలిపోయింది.

ఇన్నేళ్ళయి కాపురం చేస్తున్నా, మొయ్యలేని బరువుమోస్తూ గానుగెద్దులా కుటుంబాన్ని లాక్కొస్తున్న భర్తకి తన కోరిక చెప్పడానికి ఆమెలోని విజ్ఞత ఒప్పుకోలేదు.

కానీ ఎవరు పట్టుచీర కట్టుకున్నా, బజార్లో పెద్ద పెద్ద షాపులముందు షోకేసుల్లోని బొమ్మలకి అందంగా కట్టిన పట్టుచీరలు చూసినా అలా చూస్తూ నిల్చుండిపోయేది.

ఒక రోజు సుబ్బారావు భార్యతో సహా ఓ ఫ్రెండింటికి పార్టీకెడుతూ భార్య కోరిక కని పెట్టేశాడు.

"పరం !... పట్టుచీరలంటే నీ కంత ఇష్టమా ?" అన్నాడు పేవ్‌మెంట్‌మీద ఆగిపోయి, షాపుబైట అమర్చిన ఓ పట్టుచీరకేసి చూస్తున్న భార్యతో—

"ఆఁ?...అఁ హఁ .." ఉలిక్కిపడింది కామేశ్వరి.

"అంత కంగారెందుకు ?... పట్టుచీరలంటే నీకు చాలా ఇష్టంకదూ?" ఆప్యాయంగా అన్నాడు నడుస్తూనే—

## సంక్రాంతి లక్ష్మి

మనసులలో నీ కోసం ఆశల గాలిపటాలు
ఎగిరేవేళ ఇది
జరజర రావమ్మా ఓ సంక్రాంతి లక్ష్మి

రైతుల కలలన్నీ ధాన్యపు రాసులుగా
మారే కాలమిది
గబగబ రావమ్మా ఓ సంక్రాంతి లక్ష్మి

మమతల ముగ్గులు తీర్చిన ప్రతి లోగిలీ
పలికింది నీకు ఆహ్వానం
చెరచెర రావమ్మా ఓ సంక్రాంతి లక్ష్మి

శీతగాలికి వేస్తారులే నీకు భోగిమంటలు
వెరవక
వడివడిగా రావమ్మా ఓ సంక్రాంతి లక్ష్మి

ప్రతి ఇంటా బొమ్మల కొలువందున్నారు
దేవతలంతా
బిరబిర నీవూ రావమ్మా ఓ సంక్రాంతి లక్ష్మి

మా ఆశలకు ఊపిరిగా క్రొత్త క్రాంతిని
నీతో తెస్తూ
త్వర త్వరగా రావమ్మా ఓ సంక్రాంతి లక్ష్మి

— ఇసుకపల్లి సుజాత

"అవు ..నండీ ! . కానీ మీరు . కొనద్దు" తడబడిందామె.

పేలవంగా నవ్వాడు సుబ్బారావు.

"పిచ్చిదానా ! ఇప్పుడు నువ్వు కావాలంటే మాత్రం నేను కొనగలనా?" అతని కంఠంలో బాధ తొంగి చూసింది.

భర్త ముఖంలోకి చూసిన పరమేశ్వరి చాలా బాధపడింది. తన చపలచిత్తత్వానికి కాస్త సిగ్గు పడింది కూడ !

"సరి ! సరి ! ముందు పదండి ! మనం ఇలా కష్టసుఖాలు చెప్పుకుంటూ వెళ్తే అవతల పార్టీ అయిపోతుంది " నవ్వుతూ మాటమార్చేసింది

ఆరోజే సుబ్బారావు కఠిన శపథం చేసుకున్నాడు. భార్యకెలాగైనా ఓ పట్టుచీర కొని పెట్టాలని ! ..

* * *

"పరం ! త్వరగా రావాలి !" అరుస్తూ హడావిడిగా వచ్చాడు సుబ్బారావు.

అతని ముఖం వెలిగిపోతూంది !

భర్త అరుపుకి కంగారుగా పరిగెత్తుకొచ్చింది పరమేశ్వరి "ఏమిటి ?" అంటూ

"ఓ గుడ్ న్యూస్ !. !" ఊరిస్తున్నట్టు అన్నాడు సుబ్బారావు

"ఏమిటండీ...!" ఆశ్చర్యంగా అంది పరమేశ్వరి.

"నీకో పట్టుచీర రాబోతోంది !"

"ఏమిటి ?" ఉలిక్కిపడింది పరమేశ్వరి.

"అదేనోయ్ ! . నీకో పట్టుచీర కొన బోతున్నాను !"

"నిజం ?... మ... రి... డబ్బు ?"

"ఉంది లేవోయ్ !" నవ్వేశాడు సుబ్బారావు.

"ఏరా అబ్బాయ్ ! మొన్న చిన్నమ్మాయి కొడుక్కి మురుగులు చేయిద్దామంటే దమ్మిడీ లేదన్నావ్ ?" అదోలా చూసింది తల్లి.

అదేం పట్టించుకోలేదు సుబ్బారావు. "ఏ రంగు కావాలి ?" ఉత్సాహంగా అన్నాడు

"పట్టుచీర ముదురురంగైతేనేబావుంటుంది!" అంది పరమేశ్వరి ఆనందంగా.

"కానీ ." ఆగిపోయాడు సుబ్బారావు.

"ఊఁ .. కానీ ...?" గుండె క్షణం ఆగింది పరమేశ్వరికి.

"అది ప్యూర్ సిల్క్‌కాదు ! కానీ . అచ్చం పట్టు చీరలానే ఉంటుంది బోలెడు జరీ ! మా ఆఫీసులో వాళ్ళు చాలా మంది తీసుకుంటున్నారు !"

"ఓస్ ! అదా . మరేం పరవాలేదు ! ఈ రోజుల్లో మంచి జరీ వున్న ప్యూర్ సిల్క్ చీరలు కొనాలంటే మాటలతో ఉందా ఏం ? ఇంతకీ ఖరీదెంత ?" అంది పరమేశ్వరి.

"మూడువందల యాభై !"

"కా ..నీ... అంత డబ్బు ?..."

"అదే చెప్పబోతున్నాను ! వాయిదాల పద్ధతి ! నెలకి ఇరవై రూపాయలిస్తే చాలు !"

"ఆఁ ? " పరమేశ్వరి మురిసిపోయింది.

తెల్లవార్లూ, చీర ఏ రంగులో ఉండాలో, బార్డర్ ఎలా ఉండాలో ఒకరొకరు సంప్రదించుకుని,

దీపావళి కథలపై వ్యాసరచన పోటీలో మొదటి బహుమతి రు. 250 లు పొందిన వ్యాసం

# అంతరంగ మథనం - మనో విశ్లేషణ!

ఈ ఏటి దీపావళి కథల పోటీలో ఎన్నికైన కథలలో అగ్రగామి— 'నీ గుండె కార్చిన కన్నీళ్ళు, ఇందులో భర్త మరణానంతరం భార్య పడే మనోవేదన చక్కగా చిత్రీకరింపబడినది. కథచివరలో వసుంధరమ్మగారి అంతరంగ మథనమూ— మనో విశ్లేషణా గొప్పగా వుంది.

ఇక ద్వితీయ స్థానం పొందే 'మదర్పిత... తాంబూలాది' అన్న కథలో భరద్వాజ అనబడే జి. ఎమ్. గారు మూర్తి, సుజాత దంపతుల యెడ పెళ్లిలో కనబర్చిన ప్రేమా; వాళ్ళ తన బంధువులు కారనీ, తన అధికారానికీ— హోదాకూ సరితూగరని తెలిసిన తర్వాత ప్రదర్శించిన కర్కశత్వమూ— నేటి సమాజపు పోకడకు చక్కని ప్రతిబింబం. పాత్రలను మలచిన తీరూ— కథా గమనమూ చాలా నేర్పుగా వున్నాయి.

'దూరం' అన్న కథలో నాగరికత పెరుగుతున్న కొలదీ మనుషుల అంతరంగాలు— ఎన్నివేల మైళ్ల దూరాలకు నెట్టివేయబడుతున్నవో, ఎన్ని అగాధాల గవతల దిక్కుతోచక నిల్చున్నవో తెలుసుకుంటాము. ఇది మూడో శ్రేణికి వెళ్తుంది.

నాలుగోవరుసలో నిలిచేది 'పిసరంత గుండె' నిరుద్యోగి శంకరం ఈతిబాధలూ— ఆతడు పాపపై పెంచుకున్న మమతలూ— జీవనసమరంలో గెలువలేక జీవితాన్ని విషాందాంతంగా మార్చుకున్న ఆతడి నిర్ణయమూ ఏమనిపిస్తాయంటే— 'పాపం పిరికివాడు ! శంకరం' అని

ఆ తర్వాత 'హసీనా' అట్టడుగువర్గాలవారిని 'డబ్బు' ఎలా శాసిస్తుందో, దాని ప్రభావం వారి జీవితాలపై ఎంతగా వుంటుందో ఎలుగెత్తి చాటుతుంది.

ఆఖరిది 'ఉప్పులేని కూడు'లోని లింగన్నపాత్ర— బాధ్యతలెరుగని తండ్రులకు చక్కని చురక అటువంటి వారిలో ఉన్నతాదర్శాలనూ, పశ్చాత్తాప హృదయాలనూ ఆశించే 'వెంకటే'శాల ప్రయత్నం— 'ఎండమావిలో నీళ్ళు త్రాగునట్లు.'

— వారెడ్డి వాగిరెడ్డి

ఆఖరికి నీలంరంగు చీరకి ఎర్రని బార్డరైతే బావుంటుందని నిర్ణయించుకున్నారు. ముసలావిడ గొణుగుకున్నా, అదేమీ పట్టించుకోకుండా నిద్రపట్టేన కాసేపూ . . కొనబోయే పట్టుచీర కట్టుకుని గిలకలా తిరిగేస్తున్నట్టు కలలు కనేసింది పరమేశ్వరి.

* * *

మర్నాడు ఇద్దరూ వెళ్ళి పట్టుచీర తెచ్చుకున్నారు. ఒక్క అత్తగారు తప్ప పరమేశ్వరి చీరని ఇరుగు పొరుగులంతా ఎంతో బాగుందని మెచ్చుకున్నారు

దాన్ని చూసుకుంటూ, వారి మాటలు వింటు పరమేశ్వరికి తాను ఇంద్ర పదవి అలంకరించినంత ఆనందం కలిగింది. ఓ సారి అలా కట్టేసుకుని, నాలుగు కలరా ఉండలు తెప్పించుకుని జాగ్రత్తగా ఆ చీర మడతల్లో పెట్టి పెట్టె అడుగున అంతకన్నా భద్రంగా దాచింది, త్వరలో జరగబోయే ఆమె అక్క కూతురి పెళ్ళిలో అది కట్టుకుని, జరీ అంచులు కనిపించేలా పైటకొంగు దోపుకుని గర్వంగా తిరగాలని.

ఉరుములేని పిడుగులా సుబ్బారావు పెద్ద చెల్లెలు, పినమామగారి కొడుకు పెళ్ళి కోసం, దిగబడి హటాత్తుగా వదినగారి చీర చూసి కాస్సేపు ముఖం మాడ్చి వెంటనే తేరుకుని,

"వదినా ! నీ చీర చాలా బావుంది !... ఓసారి కట్టుకోవద్దూ ? మా మరిది పెళ్ళిలో ?" అంది.

పరమేశ్వరి తుళ్ళిపడింది.

కారణం ఆమె అక్క కూతురి పెళ్ళి కూడా ఆ వాగంలోనే.

దాన్దేముంది. కానీ... నేనూ పెళ్ళి కెళ్ళాలి!" గునిసింది.

"మీ అక్క కూతురు పెళ్ళి పదిహేను గదా ! ఈ పెళ్ళి పదమూడేనాయె! పదమూడు తాను కట్టుకుని... నీకు పంపితే, నువ్వు పదిహేనున కట్టుకుందువుగాని !" అంది అత్తగారు మార్గం సూచించినట్టు.

## పరమేశ్వరి పట్టుచీర

"కానీ... నేను పన్నెండు ఉదయమే వెడుతున్నానుగా ?" మెల్లగా అంది పరమేశ్వరి.

"అయితేనే... సుబ్బులొచ్చేది పధ్నాలుగు కదా వాడితో పంపుతుందిలే !" తేలిగ్గా అంది అత్తగారు.

ఈసారేమనాలో తోచలేదు పరమేశ్వరికి. మురిసిపోతూ చీర తన పెట్టెలో సర్దేసుకుంది పెద్దమ్మాయి

* * *

పదిహేను రాత్రి ఏడు గంటలు దాటింది. పెళ్ళిల్లు ఎంతో సందడిగా ఉన్నా భర్త రాకకోసం ఆతృతగా ఎదురుచూస్తోంది పరమేశ్వరి.

సుబ్బారావు వచ్చాడు.

అతనిక్కూడా ఫలహారాలిచ్చి కుశలప్రశ్నలు వేశారు తోడల్లుడు, వదినగారు.

"ఏదమ్మా... నీ చీర ?... చూపించు ! తెగ మురిపించేశావ్ ?" నవ్వుతూ అంది పరమేశ్వరి చిన్నక్క.

"చీర తెచ్చావా ?" అన్న భార్యకేసి నవ్వుతూ చూసి సూట్‌కేస్‌లోంచి ఓ పేకెట్ తీసి భార్య కందించి తోడల్లుడితో కబుర్లలోపడ్డాడు సుబ్బారావు

మెల్లగా కవర్లో పెట్టిన చీర మడతని బైటికి తీసింది పరమేశ్వరి. అంతా ఆతృతగా చూస్తున్నారు.

చీరని పూర్తిగా చూసిన పరమేశ్వరి నోట ఓ చిన్న కేకలాంటిది వెలువడింది. తల తిరిగి మైకం వచ్చినట్టు కుప్పకూలిపోయింది.

చీర కాళ్ళముందు పడిపోయింది.

భార్య ప్రవర్తనకి బిత్తరపోయిన సుబ్బారావు కంగారుగా లేచి కిందపడ్డ చీరని చేతుల్లోకి తీసుకున్నాడు.

"అది తనుకొన్న చీరేనా?" అన్న అనుమానం అతని నోట మాటరానీలేదు.

లేత నీలం రంగు చీరంతా అంచునుండి దిగిన ఎర్రని మరకలతో, అంచంతా వెలిసిపోయి, ఏ రంగో తెలియనట్టుగా ఓ పెద్ద బామ్మగారి మడిబట్టలా ఉంది.

ఇంకా చెప్పాలంటే ఓ రంగు రంగుల అలుగ్గుడ్డలా ఉంది !

తెల్లబోయాడు సుబ్బారావు. తాను కొన్న అందమైన చీరకి ఈ రూపెలా వచ్చిందో బుర్ర పగలగొట్టుకున్నా అర్థంకాలేదతనికి.

అసలు జరిగిందిది !

ఆ పెద్దమ్మాయిగారు, పెళ్ళిలో ఎంచక్కా అది కట్టేసుకుని కులాసాగా పందిరంతా, తిరిగేసి, అలసిపోయి, "పసివాడు" అని వాళ్ళనుకునే ఆఖరి వాణ్ణి ఒళ్ళో పెట్టుకుని ఓ పెద్ద గ్లాసునిండా కాఫీ తెచ్చేసుకుని సేవిస్తూ కూర్చుంది.

ఆ కుమార రత్నం ఇది పట్టుచీరగదా అదైనా చూడక, ఒకటి, రెండు పన్లు చెయ్యడమేగాక తల్లి తాగుతున్న అర్ధశేరు కాఫీ ఒక్క విదిలింపుతో చీరమీద వంపేసి, వేడి కాఫీ వంటిమీదపడి చురుక్కుమనడంతో ఆరున్నొక్క శృతి ఆలపించాడు.

చీర పరిస్థితి గమనించిన పెద్దమ్మాయి ఓ క్షణం కొయ్యబారిపోయింది. వెంటనే తేరుకుని, కాస్సేపాలోచించి, ఓ చారెడు సర్ఫ్‌వేసి నానబెట్టి శుభ్రంగా ఉతికేసింది. దాంతో అన్ని రంగులూ ఏకమై అది ఒరిజినల్‌గా ఏ రంగో తెలియనంతగా మారిపోయి, ఎంచక్కా ఇంద్రధనుస్సులోని రంగుల్లా, మధ్య మధ్య మాడరన్ ఆర్ట్‌లా తమాషాగా తయారైంది.

ఆ చీరని ఓ పావలా ఇచ్చి ఇస్త్రీ చేయించి ఒకటికి రెండుసార్లు చూసి కవర్లో పెట్టి, మధ్యలో అన్నగారు విప్పకుండా పిన్నులుపెట్టి మరీ ఇచ్చింది పెద్దమ్మాయి.

ఆ ప్యాకెట్ భద్రంగా భార్య కందజేశాడు సుబ్బారావు.

పాపం ! పరమేశ్వరికి పట్టుచీరమీది మోజైనా తీరలేదు ! దానికైన అప్పయినా తీరలేదు. కానీ . . ఆ చీర మాత్రం కీర్తిశేషురాలైపోయింది ! సారీ ! కీర్తిశేషిగాపోయింది ! ★